యువ నాయకుడుకి ఘన సన్మానం

విశాలాంధ్ర-అరకులోయ : సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా అరకులోయ మండలం చినలబుడు గ్రామపంచాయతీ ధొరవలస గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు స్థానిక గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మొశ్య రాజ్‌కుమార్‌కు దొరవలస గ్రామస్తుల ఘన స్వాగతం పలికారు. అంతకుముందు గ్రామస్తులు ఆదివాసి గిరిజన సంప్రదాయ నృత్యం థింసా మహోత్సవమునకు విచ్చేసిన శుభ సందర్భంగా తిలకం దిద్ది మంగళ హారతులు ఇచ్చి దుస్సాలువతో సత్కరించారు.డప్పు వాయిద్యాలతో యువత కేరింతలతో గ్రామ పెద్దల సమక్షంలో భుజం మీద ఎత్తుకొని ఊరేగింపుగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ దొరవలస గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏ సహాయం సహకారం కావాలన్నా నన్ను సంప్రదించవచ్చునని మీ అభిమానం నాపై ఇలాగే నిరంతరం ఉండాలని అయన కోరారు. గ్రామంలోని క్రీడాకారులు నైపుణ్యంవంతంగా ఎదగడానికి తమ వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా తెలిపిన వైసిపి యువ నేత మొశ్య రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా దొర వలస గ్రామస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ అనేక విధములుగా తోడ్పాటు అందిస్తున్నందుకు కృతజ్ఞత కలిగి ఉంటామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

పివిటిజిలకు మంజూరైన గృహాలు సత్వరమే పూర్తి చేయాలి : ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలోని పివిటిజిలకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటీజీ లకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, ఏడు మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని సచివాలయాల పరిధిలో పివీటీజీ లకు మంజురైన పీఎం జన్మన్ పథకం ద్వారా ఒక్కొక్క మండలంలో అదేవిధంగా సచివాలయ పరిధిలో ఎన్ని గృహాలు మంజూరు అయినవి ఇప్పటివరకు ఎన్ని గృహాలకు పనులు ప్రారంభించింది మండలాల వారీగా, సచివాలయాల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. టీవీటీజీలకు మంజూరైన గృహాలకు పొజిషన్ సర్టిఫికెట్ కావాల్సి ఉన్న యెడల పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మంజూరైన గృహాలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు ఈనెల 30 నాటికి సర్వే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని సచివాలయాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నది లేనిది ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం పనులు పూర్తి చేసే విధంగా ఒక ప్రొఫార్మ్ తయారుచేసి అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వై రామవరం మండలం. మారేడుమిల్లి మండలాల్లో పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టి అదేవిధంగా ఏడు మండలాలకు సంబంధించిన ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు ఫిబ్రవరి 15 నాటికి అన్ని మండలాల్లో పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. టీవీటీజి గ్రామాలకు సంబంధించిన జన్మన్ పథకం ద్వారా ఏమైనా పెండింగ్లో ఉన్న కరెంటు పనులు అదేవిధంగా తాగునీటి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాల్లోని మారుమూల గ్రామాలలో సెల్ఫోన్ టవర్లు మంజూరైనవి ఎక్కడెక్కడ పనులు జరుగుచున్నవి ఇంకా ఎన్ని పనులు పెండింగ్లో ఉన్నవి తదితర విషయాలు ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం గృహాలు సగాలను మంజూరు చేసే విధంగా సంబంధిత అధికారులు సిబ్బంది సంబంధిత అధికారుల అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ పథకం ద్వారా పివిటిజిలకు మంజూరైన గృహాలకు రెవెన్యూ శాఖ పరంగా నిబంధనల ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్లు పరిశీలించి మంజూరు చేయాలని ఆమె అన్నారు. ఈ పథకం పనులు సకాలంలో పూర్తిచేసే విధంగా సంబంధిత తాసిల్దారులు, ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు పి.రామకృష్ణ, సిహెచ్ శ్రీనివాసరావు, కె.సూర్యనారాయణ, కె.సత్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, ఎంపీడీవోలు శ్రీనివాసరావు దొర, రత్నకుమారి, యాదగిరి ఈశ్వరరావు, విశ్వనాథ్, ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, గాబ్రియేలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, గౌతమి, పి.వెంకటరమణ, సుబ్బారావు, మల్లికార్జునరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జూదం కోడిపందాలు ఆడుతున్న పదిమంది అరెస్టు

విశాలాంధ్ర-గంగవరం : మొల్లేరు గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న నలుగురిని, బి.శివరామ పట్నం గ్రామ శివారులో జూదం ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు గంగవరం ఎస్సై బి.వెంకటేష్ తెలిపారు. శుక్రవారం అందిన సమాచారం మేరకు ఆ గ్రామాల్లో పర్యటించి జూదం ఆ డుతున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అనంతరం మొల్లేరు కాటంస్వామి జాతర కమిటీ సభ్యులతో ఎస్ఐ మాట్లాడుతూ జాతరలో ఎటువంటి అసాంఘి కార్యక్రమాలు, ఉత్సవంలో ఎటువంటి అస్లీల నృత్యాలుగాని, అసాంఘిక కార్యక్రమాలుగాని నిర్వహించరాదని సూచించారు.

చాపరాయిలో పోటెత్తిన పర్యాటకులు

విశాలాంధ-దుంబ్రిగూడ: పర్యాటక కేంద్రం అయిన చాపరాయి జల విహారిలో శుక్రవారం పర్యాటకులు పోటెత్తారు. సంక్రాంతి సెలవుల నేపథ్యం లో పర్యాటకులతో సందర్శిత కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి. ఉదయం మంచు అందాల నడుమ పర్యాటకులు గడుపుతూ మధ్యాన్ని వేళలో జలపాతాల చెంత సరదా స్నానాలతో ఆనందంగా గడుపుతున్నారు. చాపరాయి జలవిహారి, అంజోడ సిల్పాం పీసరిలో సెల్ఫీలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా పర్యాటకులు ఆనందంగా గడుపుతున్నారు.

గిరి గ్రామంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: గిరిజన గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటుతున్నాయి. సంబరాల్లో భాగంగా గ్రామాల్లో థింసా నృత్యాలు, సెర్ బుడియాల సందడితో పండుగ వాతావరణం నెలకొంటుంది. బంధువుల సమక్షంలో తీపిని పంచుకుంటూ సంక్రాంతి సంబరాల్లో గిరిజనులు మునిగిపోతున్నారు. గ్రామాల్లో సంక్రాంతి సంబరాలతో గిరిజనులు ఆనందంగా గడుపుతున్నారు. ఉదయం సెర్ బుడియాల సందడి, సాయంత్రం అయిదు నుంచి పది గంటల వరకు థింసా నృత్యాలతో గిరిజనులు అలరిస్తున్నారు. మండలంలో సంక్రాంతి సంబరాలతో గిరిజనులు ఉల్లాసంగా గడుపుతున్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు
మారేడుమిల్లి, రంపచోడవరం,
ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.
7989138129,
7386603589

హిందూ మహిళలను కించపరిచిన పాస్టర్లను కఠినంగా శిక్షించాలి

విహెచ్పి, ఆదివాసి గిరిజన అర్చక సంఘ ప్రతినిధుల డిమాండ్

విశాలాంధ్ర -కొయ్యూరు : హిందూ సంప్రదాయాన్ని అవహేళన చేస్తూ, హిందూ గిరిజన మహిళలను కించ పరిచిన క్రిస్టియన్ పాస్టర్లపై కఠిన చర్యలు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్, ఆదివాసి గిరిజన అర్చక సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ మారుమూల నూకరాయితోట గ్రామంలో కనుమ పండుగ సందర్భంగా గిరిజన సంప్రదాయ పద్ధతిలో విరాళాలు సేకరిస్తున్న గిరిజన హిందూ మహిళలను కించపరచడమే కాకుండా వారి వద్దనున్న బిందెలపై వాహనాలు ఎక్కించి నుజ్జు చేసిన మతోన్మాద పాస్టర్లపై కఠిన చర్యలు చేపట్టాలని గిరిజన అర్చకుల సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక హిందూ పండుగలను గిరిజన సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారంగా వారు పేర్కొన్నారు. గిరిజన సంప్రదాయాల్లో భాగంగానే పండుగల నిర్వహణకు విరాళాల సేకరిస్తూ ఉంటారని అటువంటి గిరిజన మహిళలపై పాస్టర్లు దురుసుగా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. మతోన్మాద పాస్టర్లు ఇలా ప్రవర్తించడం ఆ గిరిజన మహిళలను మాత్రమే కించపరిచినట్లు కాదని హిందూ, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలను కించపరిచినట్లేనని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గిరిజన సంప్రదాయాలకు విలువ ఇవ్వకుండా వాటిని అవహేళన చేస్తూ మారుమూల గ్రామాల్లోని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మతమార్పిడిలను ప్రేరేపిస్తూ పబ్బం గడుపుకుంటున్న మతోన్మాద పాస్టర్లను మన్యం నుండి తరిమి కొట్టాలని విశ్వహిందూ పరిషత్ మండల ప్రతినిధులు మల్లిబాబు, వెంకటేశ్వర్లు, వీర్రాజు, సోమరాజు ఆదివాసి గిరిజన అర్చక సంఘ ప్రతినిధులు దేవుడు కృష్ణ మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన గిరిజన పూజారులు పిలుపునిచ్చారు.

పజలు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-సీలేరు : సీఆర్పీఎఫ్ నిర్వహించే సివిక్ యాక్షన్ కార్యక్రమాల్లో గ్రామపెద్దలు, ప్రజలు భాగస్వాములు కావాలని సీఆర్పీఎఫ్‌జీ 42 బెటాలియన్ డీఎస్పీ ఎ.సందీప్ రెడ్డి కోరారు. జీకేవీధి మండలం సీలేరు పోలీస్ స్టేషన్ భద్రత నిర్వహించే సీఆర్పీఎఫ్ జీ 42 బెటాలియన్ డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఈయన శుక్రవారం స్థానిక గ్రామ పెద్దలతో మొదటిసారిగా సమావేశమై మాట్లాడారు. సీఆర్పీఎఫ్ బలగాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అసాంఘిక శక్తుల వలన ప్రజలకు ఎటువంటి హానీ జరగకుండా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం తమను నియమించిందన్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలన్నా గ్రామస్థులంతా తమకు సహకరించినప్పుడే అది పూర్తి స్థాయిలో సాధ్యపడుతుందన్నారు. సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక ప్రజలు పోలీస్, సీఆర్పీఎఫ్‌తో సన్నిహితంగా ఎంతో ఫ్రెండ్లీగా అన్ని కార్యకలాపాల్లో పాలుపంచుకుంటారని, గతంలో ఇక్కడ నాకంటే ముందు పని చేసిన ఆఫీసర్లు అంతా ఎంతో గొప్పగా చెప్పారని, మనుముందు కూడా మాతో మీ స్నేహ సంబంధాలు ఇలానే కొనసాగించాలని కోరారు. ఈ నెలాఖరులో సీఆర్పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కార్యక్రమం కింద మహిళలకు కిట్టు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్‌లను పంపిణీ చేస్తామని, ఈ కార్యక్రమానికి మీ యొక్క సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పీ.దుర్గో, ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, ఉప సర్పంచ్ కె.వల్లీప్రసాద్, కూటమి నాయకులు సిహెచ్.రాము, మాజీ ఉప సర్పంచ్ కారే శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్షలు వృధా... అయినా నెరవేరని లక్ష్యం కథనానికి స్పందన

మురుగు కాలువలలో చెత్త వేస్తే పంచాయతీ పరంగా చర్యలు తీసుకుంటాం

పంచాయతీ కార్యదర్శి శ్రీధర్

విశాలాంధ్ర -చింతపల్లి : లక్షలు వృధా... అయినా నెరవేరని లక్ష్యం పేరిట ప్రచురితమైన విశాలాంధ్ర కథనానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు కాలువలలో చెత్తాచెదారం పేరుకు పోయి దుర్గంధం వ్యాపించడమే గాక దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రచురితమైన కథనా నికి స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ స్పందించారు. వెంటనే మురుగు కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, ప్రజలు చెత్తాచెదారాన్ని పంచాయతీ వారు ఏర్పాటుచేసిన చెత్త బుట్టల (డస్ట్ బిన్)లో వేయాలని, అలా కాకుండా మురుగు కాలువలలో వేయరాదని, కాలువలలో ఎవరైనా చెత్త వేస్తే దుకాణ యజమానులు గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే పంచాయతీ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని, సమస్య ఉంటే ముందుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

మాజీమంత్రి పుష్ప శ్రీవాణిపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : కురుపాం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పై శుక్రవారం సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలయింది. ఆమె గిరిజన కొండ దొర (ఎస్టీ) కాదని అప్పటి నాగూరు నియోజకవర్గం ప్రస్తుతం కురుపాం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నిమ్మక జయరాజు ఈ సివిల్ అపీల్ వ్యాజ్యం వేసినట్లు ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాముల పుష్ప శ్రీవాణి 2014వ సంవత్సరంలో ఎస్టీ కొండ దొర కుల ధ్రువీకరణ పత్రంతో పోటీ చేసి గెలిచిందన్నారు. గెలిచిన అనంతరం ఆమె ఎస్టీ కాదని ఎలక్షన్ పిటిషన్ నెంబరు 39/ 2014 ఎన్నికల వ్యాజ్యాన్ని ఆమె ఎన్నికలో హైకోర్టులో సవాల్ చేశారన్నారు. అయితే సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో ఎన్నికల వ్యాజ్యం పూర్తి చేయాల్సి ఉన్నా ఐదేళ్ల పూర్తయిన తర్వాత విచారణ లేకుండా కేసును కొట్టి వేశారన్నారు. తర్వాత 2019లో ఆమె ఎస్టీ కాదని ఆమె ఎన్నికల నామినేషన్ తిరస్కరించమని దరఖాస్తు చేసినా ఎన్నికల అధికారి పట్టించుకోలేదని జయరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికైన తర్వాత మరల ఎలక్షన్ పిటిషన్ నెంబరు 20/2019 ను హైకోర్టులో వేయడం జరిగిందన్నారు. కానీ విచారణలో జాప్యం జరిగినందున ఎన్నికల పూర్తయినందున ఈ పిటిషన్ అవసరం లేదని కొట్టివేసినదని అన్నారు. అందుకే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును శుక్రవారం ఆశ్రయించి న్యాయస్థానం ముందు సివిల్ అపీల్ నెంబర్ 14728 అభ్యర్థించానని ఆయన అన్నారు. ఈ పిటిషన్ వేసిన వారిలో న్యాయవాది రేగు మహేశ్వరరావు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కెవివి సత్యనారాయణరెడ్డి ఉన్నారని ఆయన అన్నారు.

నిరుద్యోగ యువత పిఎం ఇంటర్న్ షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

21 లోగా ఆన్ లైన్ నందు నమోదు కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పిఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ప్రతి ఇంటర్న్ కు 12 మాసాల పాటు శిక్షణ ఇస్తూ, నెలవారీ సహాయం కింద రూ.4,500/-లు, పరిశ్రమల ద్వారా రూ.500/-లు, సంఘటనల కోసం రూ.6,000లు వన్-టైం గ్రాంట్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే శిక్షణ కాలంలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద బీమా కవరేజీ వర్తిస్తుందని తెలిపారు. ఇంటర్న్ షిప్ అనంతరం ప్రతిష్టాత్మకమైన కంపెనీలలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21లోగా https://pminternship .mca. gov.in/login లింకులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బిటెక్ తదితర అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96769 65949, 99888 53335 నెంబర్లను ఫోన్ చేసి సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

కమ్యూనిటీ మరుగుదొడ్లు అవసరం

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జిల్లాలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అధికారులు స్వచ్ఛతపై జిల్లా కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాను స్వచ్ఛత దిశగా తీర్చిదిద్దుటకు వివిధ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారు శ్రీనివాసన్ సహాయాన్ని కూడా తీసుకోవడం జరిగిందని, వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. ప్రతి గ్రామంలో వాలంటీర్లను ఏర్పాటు చేసి స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టుటకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. పార్వతీపురంలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి నిర్దేశిత సంస్థ వచ్చి చేపట్టాల్సి ఉందని, జిల్లాలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకరించాలని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ తయారుచేసిన 10వ తరగతి టెస్ట్ పేపర్లు విడుదల

విశాలాంధ్ర -బెలగాం : యుటిఎఫ్ రాష్ట్ర శాఖ తయారుచేసిన 10వ తరగతి టెస్ట్ పేపర్లను శుక్రవారం పార్వతీపురం డిఈఓ తిరుపతి నాయుడు విడుదల చేశారు. టెస్ట్ పేపర్లు విడుదల చేసిన వారిలో డిప్యూటీ డిఈవో రాజకుమార్ మరియు కృష్ణమూర్తి, ఐటిడిఎ డిప్యూటీ డిఈఓ రాయుడు, మిగతా అధికారులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రమేష్, కుర్ర భాస్కరరావు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జియ్యమ్మవలస మండల నాయకులు మురళి మరియు ఇతర నాయకులు ఉన్నారు

ప్రమాదానికి గురైన బాధితులను ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-సీతంపేట : సీతంపేట మండలం ఆదలి వ్యూ పాయింట్ సందర్శనకు వెళ్లిన మళ్లీ వీడు గ్రామానికి చెందిన పలువురు తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డు దిగుతుండగా మలుపు వద్ద ఆటోలు ప్రమాదవశాత్తు నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైన బాధితులను, పాలకొండ ఏరియా ఆసుపత్రిలో పరామర్శించిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక. జయక్రిష్ణ పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి వైద్య అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర- పాచిపెంట : ఉరి వేసుకొని పాచిపెంటకు చెందిన సుంకర నీలిమ 32 మహిళ మృతి చెందిన విషాదికర ఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటు చేసుకుంది. పాచిపెంట హెడ్ కానిస్టేబుల్ సమర్పణరావు శుక్రవారం తెలిపిన ప్రకారం పాచిపెంట మండల కేంద్రానికి చెందిన సుంకరి నీలిమ (32) గురువారం రాత్రి 10 గంటల సమయంలో వారు నివాసం వుంటున్న ఇంట్లో ఉన్న గదిలో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై తల్లిదండ్రులు పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ సమర్పణ రావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు సామాజిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య భర్తల మధ్య మనస్పర్ధలు కారణంగా భార్య నీలిమ భర్తకు దూరంగా రాయగడలో మూడు సంవత్సరాలిగా ఉంటోంది. పెద్దలు సమక్షంలో రాజి కుదర్చడంతో కొన్ని రోజుల నుండి భార్య భర్తలు ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నారు.

ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక పశు వైద్య విద్య కళాశాలకు శాశ్వత ప్రాతిపదికపై నియామకాలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర-పాలకొండ : ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక పశు వైద్య విద్య కళాశాల గరివిడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన కావలసినంతమంది ప్రొఫెసర్స్ మరియు బోదనేతర సిబ్బంది నియమించకపోవడంతో వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి పరిశీలన సమయంలో వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి నుండ, గన్నవరం విశ్వవిద్యాలయాల పరిశోధన స్థానాల నుండి ప్రొఫెసర్స్ ను బదిలీపై తీసుకొచ్చారు.ఆయా సబ్జెక్టులలో సమగ్రంగా విద్యాబోధన జరగడానికి తగిన మేధో వనరులు కొరతగా ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విలేర్లతో మాటలాడుతు మూడు నెలల ముచ్చటగానే నవంబర్ నెలలో ఢిల్లీ నుంచి విచ్చేసిన భారత పశు వైద్య కౌన్సిల్ బృందం విచారణ సందర్భంగా విచ్చేసినటువంటి 18 మంది ప్రొఫెసర్స్ ను తిరిగి బదిలీ చేయడం వల్ల పరీక్షల సమయంలో విద్యార్థులలో నిరాశ నిస్పృహ కు గురయ్యె అవకాశాలు లేక పోలేదని అదే సమయంలో శాశ్వత ప్రాతిపదిక మీద అన్ని సబ్జెక్టులకు ఆచార్యులను నియమించడం మంచి ఫలితాలు రాబట్టడానికి తద్వారా గరివిడి లో ఉన్న పశు వైద్య కళాశాలకు గుర్తింపు వచ్చేదని మరింత ఎక్కువమంది విద్యార్థులు ప్రవేశాలకు పోటీ ఉండేదని కానీ పై స్థాయి అధికారుల,పాలకుల ఉదాసీనత వంటి చర్యల వల్ల వచ్చే విద్యా సంవత్సరంలో జాయినింగ్స్ పై దీని ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని కావున ఉమ్మడి జిల్లాల మంత్రులు,శాసనసభ్యులు, స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ప్రత్యేక చొరవ తీసుకొని పై సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. గరివిడిలో ఉన్న పశు వైద్య కళాశాల వల్ల ఉత్తరాంధ్ర లో ప్రస్తుత కొరతగా ఉన్న పశు సంపదకు,వాటి బాగోగులు వైద్య పరంగా అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని,పశు వైద్యులు పెరగడం ద్వారా గ్రామీణ ప్రాంత పాడి పరిశ్రమకు కీలకమవుతారని అటువంటి ప్రాధాన్యత ఉన్న గరివిడి పశు వైద్య విద్య కళాశాలకు కావలసిన అధ్యాపకులను,సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికపై నియమించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నారు జనార్దన్ రావు(జిల్లా అధ్యక్షులు) విజయనగరం, కనపాక చౌదరి నాయుడు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, నారు సింహాద్రినాయుడు (విశ్రాంత అర్థశాస్త్ర అధ్యాపకులు) చీపురుపల్లి అంపోలు చిన్నమనాయుడు (నీటి సంఘం డైరెక్టర్) తదితరులు ఉన్నారు.

జన్‌మాన్ పనుల వివరాలు అప్‌లోడ్ చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జన్‌మాన్ పనుల తాజా వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జన్ మాన్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు జలజీవన్ మిషన్ క్రింద నీటిని సరఫరా చేయుటకు అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. పనుల వివరాల నమోదులోనూ, చేయడంలోనూ జాప్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, డేటాలో వచ్చే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు అధిగమించాలన్నారు. వైద్య ఆరోగ్య సేవలు పక్కాగా అందాలని ఆయన అన్నారు. పివిటిజి గ్రామాల్లో అన్ని రంగాల్లో శతశాతం అభివృద్ధి జరుగుటకు అన్ని శాఖలు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి టి కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కృష్ణవేణి, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి మురలీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, ఆంధ్రుల ఆరాధ్యదైవం కీర్తిశేషులు స్వర్గీయముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారంనాడుఎంఎల్ఏ స్వగృహం వద్ద మెగా వైద్యశిబిరంను, రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఒకప్రకటనలో తెలిపారు. టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలోని మూడు మండలాల టిడిపి అభిమానులు హాజరు కావాలని కోరారు.

ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం"స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు."స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్" కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణకు సంబందించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని, మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు తగిన శ్రద్ధ చూపాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యునిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక

ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని ఆయన కోరారు. పంచాయితీరాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక-పట్టణాభివృద్ధి శాఖలు కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగిన విధంగా ఆయా శాఖల అధికారులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ప్రజల భాగస్వామ్యంతో మానవ హారాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి అంశాన్ని యాప్ లో అప్లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణ చేసిన అనంతరం, అపారిశుధ్య ప్రదేశాలను గుర్తించాలని ఆయన సూచించారు. చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం - ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త-పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆయన ఆదేశించారు. దోమలు నివారణకు ఆయిల్ బాల్ వినియోగించడం, మురుగునీరు నిల్వ లేకుండా చూడటంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పథకం క్రింద చెరువులను బాగు చేయడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టవచ్చని ఆయన అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారాలని ఆయన స్పష్టం చేశారు.

నెలకు ఒక థీమ్ : ఈనెల 18వ తేది నుండి వచ్చే 12 నెలల పాటు నెలకు ఒక థీమ్తో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి మాసంలో 'న్యూ ఇయర్ - క్లీన్ స్టార్' థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో 'సోర్సు - రిసోర్సు', మార్చిలో 'అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్-ప్రమోట్ రీయూజబుల్స్', ఏప్రిల్లో 'ఇ-వెక్', మేలో 'నీరు-మీరు', జూన్లో 'బీట్ ది హీట్', జులై లో 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్", ఆగస్టులో "మాన్ సూన్ హైజినిక్', సెప్టెంబరులో "గ్రీన్ ఏపి", అక్టోబరులో "క్లీన్ ఎయిర్", నవంబరులో "పర్సనల్ అండ్ కమ్యునిటీ హైజిన్", డిశంబరు మాసంలో "ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" థీమ్లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతినాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి బి.రామ్గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ

విశాలాంధ్ర-దేవీపట్నం : విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవిచౌక్ శ్రీకనక దుర్గమ్మ వారి ఆలయం వద్ద 50 కేజీల పులిహోర, డ్రైవర్స్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయం, అలాగే గాదేలపాలెం గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, ఏజెన్సీ దేవీపట్నం మండలం ఇందుకూరు పేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయం వద్ద పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేస్తున్నారు. శుక్రవారం కూడా యధావిధిగా ఆయా ఆలయాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్థులు, భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని, రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం దేవాలయాల వద్ద సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, దేవి చౌక్ కమిటీ సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మ్యూజిక్ ఫెస్టివల్ రాయల్ బూమ్ బాక్స్

విశాలాంధ్ర -పాడేరు:సమకాలీన హిప్ హాప్ బీట్స్తో బాలీవుడ్లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ తాజాగా జరిగిన ప్రత్యేక మీడియా ప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన మరియు ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగించింది, బ్రాండ్ యొక్క 'లివింగ్ ఇట్ లార్జ్‌లీ' సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది. వినియోగదారులు పాల్గొనడానికి కీలకమైన మూలస్తంభంగా బ్రాండ్ కోసం మ్యూజిక్ నిలిచింది. రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ బాలీవుడ్ శాశ్వతమైన శ్రావ్య గీతాలను హిప్-హాప్ ఉత్సాహంతో ఎంతో ధైర్యంగా కలిపింది. నేటి తరం, జనరేషన్ లార్జ్ యొక్క ఒరిజినల్ సౌండ్ ను తయారు చేసింది. ఫెస్టివల్ యొక్క విలక్షణమైన రూపం ట్రెండ్స్ ను అనుసరించడానికి బదులు ట్రెండ్ ను సృష్టించే నేటి యువతకు అనుగుణంగా ఉండే విలక్షణమైన సౌండ్ ను తయారు చేసింది.

చదువుల తల్లి ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర-దేవీపట్నం : విద్యా బోధన అందించిన గురువులతో 2008 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆత్మీయ కలయిక కన్నుల పండగగా సందడి చేశారు. అంతులేని ఆనందాలతో ఆ క్షణం గడిపిన గురుతులతో ఒకరిని ఒకరు కలుసుకుని ఆ చదువుల తల్లి ఒడి లో ప్రాంగణ లో విన్యాసాలు పాటలతో సందడి జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసుకుని విద్యాభ్యాసం నేర్పిన గురువులకు శాలువాలు కప్పి, బొకేలు ఇచ్చి తేనేటి విందు ఏర్పాటు చేసుకుని పూర్వ విద్యార్థి, విద్యార్థులు అంతులేని ఆనందం మధ్య సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ మేము మీతో గడిపిన క్షణాలు ఇంకా మరవలేదని అదే విధంగా మా స్టూడెంట్ ప్రతి ఒక్కరు కూడా చిన్నదో పెద్దదో ఉద్యోగం, వ్యాపారాలు చేసుకుంటూ మంచి స్థాయిలోకి రావడం మాకు ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఈ రోజుల్లో స్కూలు ప్రాంగణం దాటితే కనీసం గురువుల్ని గుర్తు చేసుకునే రోజులు పోయాయని అలాంటిది మీ పూర్వ విద్యార్థులు మేము ఎక్కడ ఎక్కడ ఉన్నా మా అడ్రస్ లు ఫోన్ నెంబర్లు తీసుకుని మమ్మల్ని కలుసుకునే ఇన్విటేషన్ కార్డు కొట్టించి ఒక డేట్ పెట్టి ఈరోజు కులమత అతీతంగా ఆత్మీయ కలయిక మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చారని అంటున్నారు. పలువురు స్టూడెంట్ మాట్లాడుతూ మేము ఆ రోజుల్లో మీ పట్ల ఏమైనా తప్పొప్పులు మాట్లాడి ఉంటే మమ్మల్ని క్షమించి ఆశీర్వదించాలని ఆ విద్యార్థులు, విద్యార్థినిలు క్షమాపణలు కోరారు. ఆ రోజున మీరు చెప్పిన ప్రతి మాట కూడా మాకు ఎప్పటికీ గుర్తున్నాయని హితవి పలికారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి మాకు విద్యాభ్యాసం నేర్పించిన గురువులకు ఈరోజు మేము ఎంతగానో రుణపడి ఉన్నామని వివరించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర- సీతంపేట : మండలం కిట్టాలపాడు జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహన దారులతో సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మన్నరావు రోడ్డు భద్రత నియమాలు పాటించాలనిఅన్నారు. టూవీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్, ద్విచక్ర వాహన యజమానులు పాల్గొన్నారు.

అధిక లోడ్ వాహనాల్లో ప్రయాణాలు వద్దు

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శశి కుమార్

విశాలాంధ్ర-బెలగాం : అధిక లోడ్ వాహనాల్లో ప్రయాణాలు వద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. శశి కుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా సంక్రాంతికి సొంత ఊర్లకు విచ్చేసిన ప్రజల తిరుగు ప్రయాణంలో ఉన్నవారికి శుక్రవారం పార్వతీపురం రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గమ్య స్థానాలను తొందరగా చేరుకోవాలనే ఉద్దేశంతో అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ లు, ఇతర వాహనాలలో ప్రయాణించరాదని కోరారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని అన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మందితో ద్విచక్ర వాహనం నడపరారని ఆయన పేర్కొన్నారు. వాహనాలను అధిక వేగంతో నడుపరాదని అధికారులు సూచించారు. కుటుంబ భద్రత గుర్తు పెట్టుకోవాలని ఆయన చెప్పారు. రహదారి సురక్షిత నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ప్రతి క్షణం జాగరూకతతో ఉండాలని, ప్రాణాలు అమూల్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు ముందస్తు చర్యలు

ఐటిడిఏ పిఓ కట్టా సింహాచలం

విశాలాంధ్ర-రంపచోడవరం : పూర్తిస్థాయిలో మలేరియా నిర్మూలించే విధంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించిన వైద్యాధికారులతో, సబ్ యూనిట్ అధికారులతో, ఏఎంఓతో, ఏజెన్సీలోని గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఎ యన్ యంతో మలేరియా నిర్మూలన కొరకు ముందస్తు చర్యలపై ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ సంవత్సరం మలేరియా పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా ఎక్కడికి అక్కడ ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాలు నిర్వహించుచున్నది ముందస్తు యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఫీవర్ కేసులు సంభవించకుండా ఎప్పటికప్పుడు డోర్ టు డోర్ సర్వే చేయాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రంపచోడవరం, కాకినాడ, రాజమండ్రి రిఫరల్ కేసులు సంబంధిత ఎయన్ యం లు ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని ఆయన అన్నారు. ఎవరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జ్వరాలతో వచ్చిన వారిని వెంటనే వైద్య పరిశీలన నిర్వహించి రక్త నమోనాల సేకరించి జ్వరాలు ఉన్న వారిని ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు ఆశ్రమ పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలు వైద్యాధికారులు పర్యటించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలపై వైద్య పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బర్త్ వెయిటింగ్ హాలులకు డెలివర్లకు వచ్చిన గర్భిణీ

స్త్రీలకు ఎప్పటికప్పుడు డెలివరీ అయ్యేటంతవరకు వైద్యాధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాములో ఓపీలను పెంచాలని ఆయన అన్నారు. ఈనెల 20వ తారీకు నుండి లెప్రసికేసులు గుర్తించేందుకు ఏడు మండలాల్లోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎడియం&హెచ్ఓ డాక్టర్ శిరీష, రంపచోడవరం, అడ్డతీగల, వై రామవరం ఆసుపత్రులకు సంబంధించిన సూపరింటెంట్లు డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ రాహుల్, డాక్టర్ సతీష్, సిడిపివోలు సంధ్యారాణి, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మి, ఏ ఎం ఓ రాజు, ఎం పి హెచ్ ఓ పీటర్, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు,సబ్ యూనిట్ అధికారులు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఎయన్ యం లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బెరియా గాస్పెల్ చర్చ్ ఆలయ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-ఎటపాక: బెరియా గాస్పెల్ చర్చ్ ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం ఎటపాక మండలం బెండిరేవులో ఘనంగా నిర్వహించారు. పాస్టర్ దానియల్ అద్వరంలో శుక్రవారం ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టి అనంతరం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ ఏసు పాదం, స్టీవెన్, చిరంజీవికి మాట్లడుతూ ఆలయంలోకీ ప్రార్థన చేపడితే దేవుని సన్నీదిలో దేవునికి తెప్పుకున్నట్లెనని వారన్నారు. ప్రతి ఒక్కరూ నూతనంగా నిర్మించిన దేవుని ఆలయంలో ప్రార్థనలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 భాగంగా, రాష్ట్ర రవాణా

శాఖ కమీషనరు, విజయవాడ వారి ఆదేశాల ప్రకారం శుక్రవారం జిల్లా రవాణా శాఖాధికారి టి. దుర్గా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సహాయ ఇంధన శకట తనిఖీ అధికారులు జి. సత్యనారాయణ, ఎస్. రమేష్ కుమార్లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పాసింజర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలసి సుమారు 200 మంది డ్రైవర్లు, ప్రయాణీకులకు పార్వతీపురం మన్యం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించి రహదారి భద్రతకు సంబంధించి సూచనలను తెలియ చేయడం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని నడిపే వ్యక్తి తప్పని సరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అధిక వేగంగా వాహనం నడపరాదని, పరిమితికి మించి అధిక ప్రయాణీకులతో వాహనం నడపరాదని, స్కూల్ పిల్లలు తీసుకు వెళ్ళే బస్సులు మరియు ఆటో డ్రైవర్స్ అధిక పిల్లలను వాహనంలో ఎక్కించరాదని మరియు అధిక వేగంతో పోరాదని, మద్యం సేవించి వాహనములను నడుపరాదని, మైనర్లు (18 సంవతరాలు నిండని వారు) వాహనాలను నడపరాదని అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో ఈ క్రింది అధికారులు మరియు రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుళ్లు, హెూం గార్డులు పలువురు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత, సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : శానిటేషన్ కార్మికులకు,మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ,రాజకీయ వేధింపులతో తొలగించే ప్రయత్నం చేస్తుందని, వేతనాలను సక్రమంగా చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులు గురి చేస్తున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం రేకపల్లిలో వరలక్ష్మి అధ్యక్షతన శానిటేషన్,మిడ్ డే మీల్స్ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఉన్నప్పటికీ అతి తక్కువ వేతనా లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు స్కీమ్ వర్కర్లు ఆందోళనలు చేస్తుంటే ఒక మూడు నెలలు ఆగండి రానున్నది మా ప్రభుత్వమే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చి,ఎన్నికల్లో గెలిచి అప్పటికి కార్మికులను రాజకీయ కారణాలతో తొలగించడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వేతనాల బడ్జెట్ కొరకు పోరాటం చేసి బడ్జెట్ ని సాధించుకొని జిల్లా కేంద్రాలకు పంపించుకుంటే, జిల్లా కేంద్రంలో నుండి అధికారులు కార్మికుల అకౌంట్స్ లోకి వేతనాలు వేయడానికి రోజుల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు. శానిటేషన్ కార్మికులకి నవంబర్ వరకు పడవలసిన వేతనాలు పూర్తిస్థాయిలో పడలేదని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అందరికీ వేతనాలు అందించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. కార్మికులందరికి పెండింగ్ వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులు అందరూ ఐక్యంగా ఉండాలని, ఒకరికి సమస్య వచ్చిన అందరూ ఆందోళనకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సంతోష్, సుబ్బారావు, కార్మికులు శైలజ,పుణ్యవతి, రమాదేవి, జ్యోతి, వెంకమ్మ, శాంతకుమారి, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-బెలగాం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా 18వ తేదీ ఉదయం 8 గంటలకు పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించే కార్యక్రమం తరువాత 8.30 గంటలకు నర్సిపురం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించే కార్యక్రమం అనంతరం పాతబస్టాండ్ వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించినున్నట్లు పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేటి నుండి లోకుల గాంధీ వాలీబాల్ టోర్నమెంట్

కొండ గొకిరి దత్తపుత్రుడు మురళీకృష్ణ

విశాలాంధ్ర-కొయ్యూరు : నేటి నుండిలోకులగాంధీ వాలీబాల్ టోర్నమెంట్ కొండ గొకిరి లోనిర్వహించడం జరుగుతుందని కొండ గోకిరి దత్త పుత్రుడు మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక విలాకర్లకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కొయ్యూరు మండలం కొండకోకిరి గ్రామంలో ఈనెల 18, 19 తేదీల్లో డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కొండ గోకిరి దత్తపుత్రుడు మురళి కృష్ణ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 12,500 తో పాటు టోర్నమెంట్ కప్పు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు 6,500 తో పాటు టోర్నమెంట్ కప్పు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో యువత ఇలాంటి మెగా టోర్నమెంట్ లను సద్వినియోగం చేసుకోవాలని మురళి కృష్ణ కోరారు అలాగే. పూర్తి వివరాలకు 9121374302, 94914328841 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఫిబ్రవరి 5 నుండి 8 వరకు తోటపల్లి వెంకటేశ్వరస్వామి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : తోటపల్లి వెంకటేశ్వర స్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంను ఫిబ్రవరి 5 నుండి 8వ తేదీ వరకు నిర్వహించుటకు ఆలయ కార్య నిర్వహణ అధికారి, తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ నిర్ణయించాయి. దేవాదాయ శాఖ సౌజన్యంతో తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ ఆలయ అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ సభ్యులు కార్యక్రమాలను వివరించారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ మదభినవోద్దండ విద్యా శంకర భారతీ స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో ప్రతిష్ట కార్యక్రమాలు, ఫిబ్రవరి 8వ తేదీన వార్షిక కళ్యాణోత్సవంలో జరుగుతుందని వారు వివరించారు. 7వ తేదీన యంత్ర ప్రతిష్ట మరియు కుంభాభిషేక మహోత్సవము జరుగుతుందని పేర్కొన్నారు. గిజబ వాస్తవ్యులు ప్రసాద్ లక్ష రూపాయలు

చెక్కును విరాళంగా కలెక్టర్ చేతులమీదుగా ట్రస్ట్ కోశాధికారి తామడ దుర్గారావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ డి. పారినాయుడు, ట్రస్ట్ కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి, కో మేనేజింగ్ ట్రస్టీ చుక్క భాస్కరరావు, ట్రస్టీలు గొట్టాపు తవిటినాయుడు, సత్యం మాస్టర్, వద్ది మహేష్, హరి, టి. శివకేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వాన్ని చూసి వాపోతున్న ప్రజలు

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి హామీలను నెరవేర్చడంలో తెదేపా సర్కారు విఫలం

పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర-చింతపల్లి : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమిలోని రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో తెదేపా సర్కారు విఫలమయిందని పాడేరు శాసనసభ్యుడు మత్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. మండలం అన్నవరం పంచాయతీ సోమవారం గ్రామంలో వైకాపా నాయకులు సుంద్రు చిన్నబ్బాయి, సుంద్రు సూరిబాబులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆహ్వానించిన మేరకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు మాసాలు పూర్తి కావస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తెదేపా నాడు చేసిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు మీనా మేసాలు లెక్కిస్తుందన్నారు. అబద్ధపు హామీలను నమ్మి మోసపోయామని రాష్ట్ర ప్రజలందరూ వాపోతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి మాయ మాటలు నమ్మి మోసపోయినప్పటికీ, మన్యప్రాంతవాసులు మాత్రం వైకాపాకు అండగా ఉండి పాడేరు నియోజకవర్గంలో తనను శాసనసభ్యునిగా గెలిపించినందుకు మన్యవాసుల రుణం తీర్చుకుంటానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం మత్స్యరాస విశ్వేశ్వర రాజు శాసనసభ్యులుగా విజయం సాధిస్తే ఆంజనేయ స్వామికి 101 కొబ్బరికాయలు కొడతానని

మొక్కుకున్న సుంద్రు సూరిబాబు ఈ సందర్భంగా శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజుతో కలసి ఆ మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి సన్యాసిరావు, తమ్ముంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, కుడుము సారి ఉప సర్పంచ్ కోటి బాబు, వైకాపా సీనియర్ నాయకుడు సాగిన గంగనపడాల్, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు వనగల బెన్నీ బాబు, సుంద్రు చిన్నబ్బాయి, కిలో ఆనంద్, పీసా కమిటీ సభ్యులు వీర వెంకట సత్యనారాయణ, సిందేరి మహేష్ , కింతులంగి కృష్ణ, భీమరాజు, సుంద్రు సూరిబాబు, శోభ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు .